కథ

"ఏ పని చేసినా త్రికరణశుద్ధిగా చెయ్యాలి, తప్పుగానీ, ఒప్పుగానీ. ఆఖరికి హత్య చేసినా కూడా మనఃపూర్వకంగా చెయ్యాలి నూటికి నూరుపాళ్ళూ."

"మనసా, వాచా నమ్మిందే ఆచరించాలి. అప్పుడే అది పరిపూర్ణ జీవితం అవుతుంది.పరిపూర్ణ సత్యం ఎన్నడూ అధర్మం కాదు. అవినీతి కాదు."

# కొండవాగు

"మనస్ఫూర్తిగా, అర్థమనస్కంగా చేసేపనికి గల తేడా ఎలాంటిదంటే బంగారానికీ గాజుకీ ఉన్నంత"

ఇవన్నీ మాష్టారు చెప్పిన వేదాలు. వాటి పునాదులపైనే కిషోర్‌కృష్ణ తనదైన దృఢమైన వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకున్నాడు. తనకి కావలసిన దాన్ని చాలా తెలివిగా అందుకోవడం, ఆ క్రమంలో నిదానంగా, నిబ్బరంగా వ్యవహరించడం నేర్చుకున్నాడు.

తల్లిదండ్రులు లేని కిషోర్‌కృష్ణ ఒక అనాథాశ్రమంలో పెరిగాడు. చిన్నప్పటినుండీ అతనికున్న ఒకే ఒక బంధం మాష్టారు. ఆయన మాటలే అతనికి శిరోధార్యం.

మాష్టారు పదే పదే చెప్పిన మాటలు విని అతను ప్రత్యేకమైన స్థిరమైన వ్యక్తిత్వం సంతరించుకున్నాడు. చదువుపూర్తి చేసి పని తన ప్రతిభకి తగిన ఉద్యోగం స్వయంకృషితో సంపాదించుకున్నాడు.

ఆ తర్వాత మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్‌గా అమ్మాయిల్ని చక్కగా తన చుట్టూ తిప్పుకున్నాడు. తనకు కావలసినంత మేరకే వాళ్ళతో స్పందించాడు. ఎక్కడివరకూ ఆనందించాలో అక్కడివరకే ఆనందించాడు.

ఎంతవరకూ ఎటాచ్డ్‌గా ఉండాలో అంతవరకే ఉండి డిటాచ్డ్‌గా ఉండిపోగలగడం అతను నేర్చుకున్న ప్రత్యేక విద్య. ఏ విషయంలోనైనాగానీ ప్రేమలేఖలూ, కన్నీటిగాథలూ ఏవీ అతన్ని కదిలించకపోవడం అమ్మాయిల్ని ఆశ్చర్యపరిచేది. ఏడ్చి అల్లరి చేసే సందర్భాలు రాకుండా చాలా లాజికల్‌గా మాట్లాడి అమ్మాయిలందర్నీ తమకు తామే మౌనంగా నిష్క్రమించేట్టుగా ప్రవర్తించేవాడు.

గ్రేడ్ వన్ ఆఫీసరయ్యాడు. అమ్మాయిల తల్లిదండ్రులు వెంటబడ్డారు. మంచి కట్నంతో ఒక అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. ఆమెతో చక్కగా కాపురం పెట్టి అన్నీ అమర్చుకుని ఆమెను తల్లిని చేశాడు.

తన సరదాలేవీ మానుకోలేదు. అది తెలిసిన భార్య కోపంగా అతన్ని నిలదీసింది.

"అవును నాకిష్టం" అన్నాడు.

"తప్పుకాదూ?" అందామె ఆవేశంగా.

"తప్పంటే ఏంటి?" నిస్సంకోచంగా అడిగాడు.

ఆమె నిర్ఘాంతపోయింది. తేరుకుని ఏదో అనబోయింది.

"నా మనసుకు తోచింది చేస్తున్నాను. నిజం చెబుతున్నాను. నీకిబ్బంది ఏముంది?" అన్నాడు మామూలుగా.

ఆమె చకితురాలయ్యింది. అబద్ధాలాడే వాణ్ణి అసహ్యించుకోవచ్చు. ప్రమాణాలు చేసి తప్పవాడిని ఈసడించుకోవచ్చు. "అవును నిజమే!" అంటున్న మనిషినేమనాలో అర్థంకాక తెల్లబోయిందామె. మరెప్పుడూ ఆ ప్రసక్తి ఆమె తేలేదు.

కిషోర్‌కృష్ణ పిల్లల్ని బాగా చదివించాలనుకున్నాడు. అందుకోసం తన సీట్‌లో ఛాన్స్ ఉన్నంతవరకూ లంచాలు తీసుకున్నాడు. పిల్లల్ని మంచి స్కూళ్ళలో, ఆ తర్వాత మంచి కాలేజీల్లో బాగా డొనేషన్స్ కట్టి చదివించాడు. తర్వాత లంచాలిచ్చి మంచి ఉద్యోగాలు వేయించాడు.

చాలా బేరసారాలు చేసి ఆడపిల్ల పెళ్ళి చేశాడు. బోలెడంత డిమాండ్ చేసి అబ్బాయి పెళ్ళి చేశాడు. పిల్లలంతా మంచి భవిష్యత్తుకోసం అంటూ అమెరికా వెళ్ళిపోయారు.

పిల్లలు దూరమయ్యారని అతని భార్య మరీ మరీ దుఃఖపడుతుండేది. అది అతనికి చాలా చిత్రమనిపించేది. కావాలనుకునే వాళ్ళు విదేశానికి వెళ్ళారు. తాము కూడా సరే నన్నారు. మధ్యలో ఈ బాధ అనే పదార్థం ఏంటో అతనికి అర్థం కాలేదు.

"అవ్వా కావాలీ, బువ్వా కావాలీ అంటే ఎలా?" అని భార్యను ఆశ్చర్యంగా అడిగాడు. ఆమె అతని ఖచ్చితమైన మేథమెటికల్ బ్రెయిన్‌కి జోహార్లర్పించింది.

"మీకు మనసు పెట్టడం దేవుడు మర్చిపోయాడు. దాని స్థానంలో మేధస్సు మాత్రమే ఉంది" అంది కఠినంగా.

"నేనెవర్నీ మోసం చెయ్యలేదు. ఎప్పుడూ నటించలేదు" అన్నాడతను. ఆమె అతనితో వాదించే శక్తిలేక మాట్లాడకుండా ఊరుకుంది.

మొదటి నుండీ ఆమె ప్రేమ అనే ఎలిమెంట్‌ని భర్త నుంచి ఎరగదు కాబట్టి పిల్లల్ని అమితంగా ప్రేమించింది. వాళ్ళు దూరం కావడం, భర్త తనని పరాయి వ్యక్తిలా చూడడం ఆమెను చాలా కృంగదీశాయి. తన బెంగని భర్తకి చెప్పలేకపోయేది. చివరికి ప్రేమకి అలమటిస్తూనే ఆమె కన్ను మూసింది.

చావును అంత దగ్గరగా చూశాక కూడా కిషోర్‌కృష్ణకి అదంటే ఆశ్చర్యం కలగలేదు. 'ఏదో ఒకరోజు నేను కూడా పోవాల్సిన వాడినే' అనుకోగలిగే నిబ్బరం అతని సొంతం.

కొడుకూ, కోడలూ, కూతురూ, అల్లుడూ అమెరికా నుంచి పరుగున వచ్చారు. వలవలా ఏడ్చారు. ఆ తర్వాత అతనిపై జాలిపడ్డారు. అది అతనికేమాత్రం నచ్చలేదు.

"మాతోపాటు వచ్చెయ్! ఒంటరిగా ఉండలేవు" అన్నారు పిల్లలు ఆప్యాయంగా.

"పుట్టినప్పటి నుండీ ఎవరు తోడున్నారు? మధ్యలో వచ్చింది మీ అమ్మ. మధ్యలో వెళ్ళిపోయింది. నా బ్రతుకు నేను బ్రతకగలను. మీరు వెళ్ళండి" అంటూ వాళ్ళని సాగనంపాడు.

ఒక వంటమనిషి కావాలని పేపర్లో ప్రకటించాడు. నలభై అయిదేళ్ళ వితంతువును కుదుర్చుకున్నాడు. ఆమె జీతభత్యాల విషయంలో చాలా చవకగా బేరమాడుకున్నాడు.

ఆమె ఇంత కావాలనిగానీ, ఇన్నాళ్ళనిగానీ ఏమీ అడగలేదు. ఏదో ఒక నీడ దొరికితే చాలన్నట్లు ఊరుకుంది. అతనే అన్నీ ఏవో లెక్కలు వేసి చెప్పాడు. ఆమె తలూపిందంతే.

ఆమె అతనికి భార్యకన్నా మిన్నగా సపర్యలు చెయ్యడం ప్రారంభించింది. అతన్ని కంటికి రెప్పలా చూసుకోవడం మొదలుపెట్టింది. ఒక స్త్రీ ప్రేమతో సాహచర్యం చెయ్యడం అతనికి ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. ఆమె కళ్ళతోనే అతనిపై ఆరాధన వ్యక్తపరిచేది. అదతన్ని మరింత ఆశ్చర్యపరిచింది.

ఆమె తనని అంత ప్రేమగా, పసిబిడ్డని సాకినట్లు అపురూపంగా చూసుకోవడం అతన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది. భార్యను అతనెప్పుడూ దగ్గర వ్యక్తిలా, ఆత్మీయురాలిగా చూడలేదు. ఒక తోటి ఉద్యోగస్తురాలిగా చూశాడు.

అతనికంటే వయసులో, లోకజ్ఞానంలో కూడా చిన్నదైన భార్య దూర దూరంగానే ఉండిపోయింది. చొరవచేసి అతని అంతరంగంలోకి ప్రవేశించలేకపోయింది.

కానీ ఈమె అతన్ని 'నువ్వు చాలా పసివాడివి, నీకేం కావాలో నీకు తెలీదు నాకు తెలుసు' అన్నట్లుగా ప్రవర్తించడంతో అతనిలో ఒకలాంటి స్పందన మొదలయ్యింది. ఇంతలో అతను రిటైర్ అయ్యాడు. చిన్న చిన్న పనులు తప్ప మిగిలిన సమయంలో తీరికగానే ఉంటున్నాడు. ఆమె గౌరవాభిమానాలకు ముగ్ధుడవుతున్నాడు.

అరవయ్యో పడిలో పడబోతున్న తను తొలిప్రేమలో పడుతున్నాడా? మోహంలో పడుతున్నాడా? అని అతనికి ఒక్కోసారి నవ్వొస్తోంది కూడా!

"ఈరోజు చికెన్ చెయ్యి" అన్నాడొకరోజు.

"అసలే మీకు కొంచెం జలుబు, దగ్గుతో భారంగా ఉంది. ఇలాంటప్పుడు ధనియాల పొడి, చారుతో తేలిగ్గా అరిగే అన్నం తినాలి. రేపు చేసుకుందాం లెండి చికెన్" అందామె.

ఆ గొంతులోని మార్దవానికీ, ఆ కళ్ళలోని ప్రేమకీ అతను మారుమాట్లాడలేక మౌనం వహించాడు.

"అయ్యో! నువ్వు చేరి మూడు నెలలయ్యింది. నీ జీతం ఇవ్వనేలేదు. ఇదిగో తీసుకో" అంటూ లెక్కలు రాసిన కాగితం, డబ్బూ ఇవ్వబోయాడొకరోజు.

ఆమె ఆత్రంగా అందుకుంటుందనుకున్నాడు. కానీ, ఆమె చదివి వినిపిస్తున్న పేపర్ నుండి తలఎత్తనే లేదు. "ఉండనివ్వండి ఎక్కడికి పోతాయి. జయప్రకాష్‌గారి నేటి భారతం చదువుతాను వినండి" అంది పేపర్ మడిచి చదవడానికుపక్రమిస్తూ.

ఆమెకి తన మీద గల నమ్మకానికి అతనికి ముచ్చటేసింది. అతనికి తొలిసారిగా మగవాడిననీ, ఆధారపడ తగినవాడిననీ ఆత్మవిశ్వాసం కలిగింది. ఒక స్త్రీ తన పై ఇంత

భరోసా ఉంచి నిశ్చింతగా ఉండడం తనికి గొప్ప సంతృప్తిని కలిగించింది.

తన భార్య ఎప్పుడూ నా కట్న సొమ్ము, వడ్డీ డబ్బు, మా నాన్నిచ్చిన డబ్బులు, మా ఇమ్మిచ్చిన బంగారం అంటూ లెక్కలు చూసుకుంటూ ఉండేది. అవి తను ఎక్కడ ఖర్చుచేస్తాడో అని భయపడి వలా కాస్తున్నట్లు వివ రాలడిగేది. ఇంత గౌరవం ఏనాడూ ఇవ్వలేదు డబ్బు విష యంలో తన భార్య.

ఆరు నెలలు గడిచినా ఆమె వర్తన తన ప్రియాతి ప్రియమైన భర్తతో కాపురం చేసే భా లాగే ఉంది. అతనిలో కృతజ్ఞత ఉక్కిరిబిక్కిరై గట్లు తెంచు ని ప్రవహించింది.

బాగా ఆలోచించి ఒకరోజు ఆ మెడలో తాళి కట్టి ఆమెను ఆశ్చర్యపరిచాడు. మానసిక సాన్నిహిత్యంతో కూడిన శారీరక సంతృప్తిని అతను మొ టిసారి అనుభూతి చెందాడు.

ఒక విశిష్టమైన జీవిగా బ్రతికిన తను తొలిసారిగా పరి పూర్ణ మానవుడిగా బ్రతుకులోని తీపి మైమరపును కనుగొ న్నాడు. అద్భుతమైన ఆనందాన్ని అ భవించాడు.

"మనిద్దరికీ పిల్లలుపుడితే బ ్రండును" అన్నాడు తన్మయత్వంతో ఆమెను గుండెల హత్తుకుంటూ ఒక రాత్రి.

"అయ్యోరామా! లోక ంతా నవ్విపోదూ!"

అం మె సన్నగా నవ్వుతూ.

"మనిద్దరం పిల్లల్ని కంటే లోకా ందుకు బాధ?" తెల్ల బోతూ అడిగాడు. ఆమె నవ్వేసి ఊర ంది.

ఇద్దరూ బయలుదేరి తిరుపతి ళ్ళారు. మంచి కాటేజ్ తీసుకున్నారు ఓ పది రోజులుందా ని. ఇద్దరూ నూతన దంపతుల్లా కంటే స్నేహితుల్లా ఎక్కు గా మసలుతున్నారు.

ఆమె అతనికి గురువు. అతన శిష్యుడు. ప్రపంచం తీరూ, తెన్నూ వివరిస్తోందతనికి. అ ను మౌనంగా ఆమె చెప్పేవన్నీ ఆకళింపు చేసుకుంటున్నా .


చిన్నతనం నుండీ తల్లీ, తండ్రీ, ో బుట్టిన వాళ్ళూ లేక పోవడం వల్ల కలిగిన లోటును ఆమె ర్తీ చేసింది.

అతనికి సన్నిహిత మిత్రురాలం ంది. ఆమె ప్రేమలో తప్పొప్పులు, మంచిచెడ్డలు, లోక పోకడ, పద్ధతీ, పడి కట్టూ, వావివరసలూ, సందిగ్ధ భావా ా అన్నీ తెలిసాయత నికి.మానవ సహజంగా మనుషుల ండే బలహీనతలూ, వాటిని సమర్థించుకునే డిఫెన్స్ ద్ధాంతాలూ, ముసు గులూ, మనుషులు తమ అంతరా ని తామెలా మభ్యపె ట్టుకుంటూ ప్రపంచాన్నెలా మభ్య పె తారూ అన్నీ తెలియ చెప్పిందామె.

మనిషి అంతరంగ ప్రపంచానికీ బాహ్య ప్రపంచానికీ ఉల వ్యత్యాసం తెలీకుండా తానిన్నాళ్ళ ప్రవర్తించాడు. వాటి మధ్య సమన్వయం సాధించడం ఎల ో ఆమె వల్ల తెలుసు కున్నాను అనుకున్నాడతను.

ఆమె తన మానసిక సంఘర్ష అతనికి చెప్పింది. భర్తండే తనకిష్టం లేకపోయినా అ ితో ఎలా కాపురం చేసిందీ ఆ తర్వాత భర్త చనిపోయ ్, ఆస్తి అంతా ఎలా అన్యాలకిపోయి తను వీధిన పడి నీ, చివరికి ఇక్కడ వంటకు చేరిందీ చెప్పింది.

ఇన్ని రోజులూ తేటి మానవుల గ్ర ావం తన మీద పడ



కుండ తనెలా జీవించింది అర్థ మయ్యిందతనికి. ఇన్ని రోజులూ ఎలాంటి అను బంధం లేకుండా తన చుట్టూ ఇనపగోడలు కట్టుకుని తన మానాన తను ఉన్నట్టు గుర్తించాడు.

తన జీవితమంతా తనిష్టం వచ్చినట్టు తను ప్రవర్తించి ఎవరినీ అనునయించాలనిగానీ, సంతృప్తి పరచాలని కానీ అనుకోకపోవడం వల్ల తన ప్రియురాళ్ళు, తన భార్య చాలా బాధపడి ఉంటారని అతనికి తోచింది.

తన పిల్లలు కూడా తన తడిలేని గుండెను చూసి ఎదురు చెప్పేవారు కాదు కానీ వాళ్ళు కూడా తమ మనసు లోని మాటల్ని దాచుకున్నారన్న సంగతి అతనికర్థం అయ్యిం దిప్పుడు.

ఈ ప్రపంచంలో అందరూ తమ మనోభావాల్ని క్రమబద్ధీ కరించి పదిమంది మధ్యలో మెలగడం కోసం ఇంత అద్భు తంగా నటిస్తుంటే తను మాత్రం తన జీవనపాత్రలో ఎటు వంటి ప్రాప్పింగూ లేకుండా స్వేచ్ఛగా జీవించాడు.

ఆత్మసాక్షాత్కారం అయినట్లయ్యి అతనిప్పుడు పూరిగా సామాన్య మానవుడయ్యాడు. ఈ విధమైన ఘర్షణ అతనికి కొత్తగా వున్నా బావుంది. తనని తాను సమాధాన పరచుకుం టూ నే సంఘనీతి నియ మాలకనుగుణంగా బైటికి మరొకలా ఎలా మెలగాలో అతనికి పూర్తిగా తెలిసిపోయింది.

పదిహేను రోజుల తర్వాత ఇద్దరూ ఇంటి ముఖం పట్టారు.

ట్రెయిన్ దిగగానే అతను "నీ మొహం మీద బొట్టు తీసెయ్! నేను నిన్ను పెళ్ళి చేసుకోలేదు. నేను తీర్థయాత్ర లకి వెళ్ళి వస్తున్నాను. నువ్వు నీ బంధువుల ఇంటికి వెళ్ళివ స్తున్నావు. ఒక గంట స్టేషన్‌లో కూర్చుని తర్వాత బయలు దేరి ఆటోలో రా! ఇవిగో డబ్బులు" అంటూ యాభై రూపా యలిచ్చి వెళ్ళిపోయాడు గబగబా.

'ఎక్కడో పుట్టి ప్రత్యేకంగా ప్రవహిస్తూ వస్తున్న ఓ నీటి పాయ కలుషితమైపోయిన సహజ స్రవంతిలో కలిసిపో వడం' చూసి ఆమె అవాక్కయింది "ఈ పాపం నీదే!" అని ఆమె అంతరాత్మ ఘోషించింది. ✪

అల్లూరి గౌరీలక్ష్మి